దసరా వేడుకల్లో ప్రొటోకాల్ విస్మరణ

వేదికపై ఫ్లెక్సీకి అరుణ శ్రీ ఫొటోను అప్పటికప్పుడు అంటిస్తున్న సిబ్బంది

కోల్‌సిటీ, అక్టోబర్ 13 : రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా వేడుకలోల కార్పొరేషన్ ఇన్‌చార్జి కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీని నిర్వాహకులు మరిచిపోయారు. స్టేడియంలో వేడుకలు జరిగే వేదికపై అతిథుల ఫొటోలతో కూడిన భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఇందులో బల్దియా ఎఫ్ఏసీ కమిషనర్ అరుణ శ్రీని మరిచిపోయి ప్రోటోకాల్‌ను విస్మరించారు. వేడుకలు జరుగుతుండగా ఫొటో లేని విషయాన్ని ఆలస్యంగా నిర్వాహకులు గుర్తించి ఆగ మేఘాల మీద అప్పటికప్పుడు ఆమె చిత్రపటం తీసుకవచ్చి తాత్కాలికంగా ఫ్లెక్సీ మీద కలెక్టర్ పక్కన అంటించారు.

వచ్చే దసరాలోగా రుడా

వచ్చే దసరాలోగా రుడా ఏర్పాటు చేస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా గోదావరిఖనిలో జరిగే దసరా వేడుకల గురించి తనతో ఫోన్‌లో మాట్లాడి తెలుసుకున్నారని చెప్పారు.వేడుకలను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు కోయ శ్రీహర్ష, కుమార్ దీపక్, సింగరేణి సీఎండీ సతీ మణి శారదా బలరాం, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్, ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

గోదావరిఖని, అక్టోబర్ 13: గోదావరిఖని స్టేడియంలో జరిగిన విజయ దశమి వేడుకల్లో కొత్త సినిమాకు సంబంధించిన పోస్టర్‌నుఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ విడుదల చేశారు. సింగరేణి కార్మికుడు ఎండీ హుస్సేన్ కొడుకు అజహరుద్దీన్ తీసిన 'కొత్త సినిమా'ను ఆదరించాలని కోరారు. రెండు నెలల్లో తెలుగు రాష్ట్రాలలో విడుదల చేయనున్నట్లు డైరెక్టర్ తెలిపారు.

అ'పూర్వ' సమ్మేళనం

కమాన్‌పూర్, అక్టోబర్ 13: జూలపల్లిలో శారదా విద్యానికేతన్‌లో 2004-05లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం ద్వారా కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా 20 ఏళ్ల తర్వాత కమాన్‌పూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పూర్వ గురువులను సన్మానించారు. చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరవేసుకుని ఆనందంగా గడిపారు. అ కమాన్‌పూర్ బాపూజీ నగర్‌లోని మాతృశ్రీ విద్యాలయంలో 2003లో పదో తరగతి చదువుకుని 21యేళ్ల తర్వాత అంతా ఓ చోట కలుసుకుని ఆనందంగా ఆట పాటలతో గడిపారు. భోజరాజు శ్రీనివాస్, సాంబయ్య, భూపెల్లి మల్లేష్, ఆరెపల్లి శంకర్, జంగపెల్లి రాజేష్, కిషన్‌లు మెమెంటో అందజేసి శాలువాతో సన్మానించి గరువుల ఆశీర్వాదం తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు మతీన్ ఖాన్, దండె రమేష్,గ డ్డి సతీష్, ఉప్పల నాగరాజు, వహీదా, మంజుల, శ్యామల, సుమలత, వనీత, కల్పన, చంద్రమౌళి, అంజనేయులు, సంతు, నిమ్మతి శ్రీనివాస్, శ్వేత, మహేందర్, రాజేందర్, శారద, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

ఓదెల, అక్టోబర్ 13: గుంపుల గ్రామ శివారులో కారు అదుపు తప్పి ఆదివారం పొలాల్లోకి దూసుకువెళ్లింది. మడక గ్రామం నుంచి జమ్మికుంట మండలం సీతంపేటకు వెళుతుండగా ప్రమాదవశాత్తు గుంపుల వద్ద రోడ్డు పక్కన పొలాల్లోకి కారు దూసుకువెళ్లింది. కారులో డ్రైవర్ ఒకరే ఉన్నారు. ఎక్స్‌కవేటర్ సాయంలో కారును పొలంలోంచి బయటకు తీశారు.

కోల్‌సిటీ :కళాకారుల నృత్య ప్రదర్శన

జ్యోతినగర్ : అకాడ ప్రదర్శన ఇస్తున్న కందినాగరాజు

వైభవంగా విజయదశమి వేడుకలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:జిల్లా వ్యాప్తంగా శనివారం విజయదశమి వేడుకలు సంబురంగా జరుపుకున్నారు. భక్తుల ప్రత్యేక పూజలు, వాహన, శమీ పూజలతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు ఆయా ఆలయాలను సందర్శించి వేడుకల్లో పాల్గొన్నారు. జమ్మి ఆకును పెద్దలు, స్నేహితులు, కుటుంబ సభ్యులకు అందజేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు ప్రాంతాల్లో రామ్‌లీలా నాను కన్నుల పండువలా నిర్వహించారు. మంథని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు చోట్ల ఎమ్మెల్యే విజయ రమణారావు శమీ పూజలు చేశారు. గోదావరిఖని సింగరేణి స్టేడియంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ హాజరయ్యారు. జబర్దస్త్ కమెడియన్ల కార్యక్రమాలు ఉర్రూతలూగించాయి.

ఫర్టిలైజర్ సిటీ : దుర్గామాతకు పూజలు చేస్తున్న సీపీ శ్రీనివాస్

ఇక్కడికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఇక్కడ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రస్తావించడంపై కార్మికులు అసహనానికి లోనయ్యారు. అప్పటి దాకా ప్రశాంతంగా ఉన్న ప్రజలు రెండు వర్గాలుగా విడిపోయి పరస్పరం దాడు లు చేసుకున్నారు. రామగుండం ఎన్టీపీసీ యాజమాన్యం టౌన్‌షిప్‌లోని జ్యోతిక రిక్రియేషన్‌క్లబ్ లలిత కళాప్రాంగణంలో తలపెట్టిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉద్యోగులు కుటుంబసమేతంగా వేడుకల్లో పాల్గొనడంతో టౌన్‌షిప్ కోలాహలంగా కనిపించింది. రామగుండంలోని డీటైపు మైదానంలో బీఆర్ఎస్ నాయకుడు కౌశిహరి ఆధ్వర్యంలో రావణాసుర సంహరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు రామగుండంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జమ్మి మొక్కలు నాటారు. ఎన్టీపీసీ పట్టణంలో శ్రీ హన్‌మాన్ అకాడమీ ప్రదర్శన ఘనంగా జరిగింది. కంది రాజయ్య స్మారకార్థం ఆయన కుమారుడు నాగరాజు అకాడ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అకాడను ప్రారంభిం చారు. మేడిపల్లి సెంటర్‌లో ఏర్పాటు చేసిన ముగింపు సభలో అకాడలో ప్రతిభ చూపిన వారికి ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు.

కమిషనరేట్‌లో ఆయుధ పూజ

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆయుధ, వాహన పూజలు నిర్వహిం చారు. ముందుగా దుర్గాదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసిన సీపీ ఆయుధాలకు పూజలు చేయిం చారు. అనంతరం పోలీసు వాహనాలను పూజలు నిర్వహించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో ఆయుధ పూజ చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్13: పెద్దపల్లి పట్టణంలో దొంగలు తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. ఆదివారం సీఐ మీడియాతో మాట్లాడారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా, గట్టి బందోబస్తు , పెట్రోలింగ్ నిర్వహిస్తున్న తరుచూ దొంగలు చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే ఇంట్లోని వస్తువులు, డబ్బు, బంగారం లాంటి విలువైన సామగ్రిని దొంగలు అపహరించే ప్రమాదం ఉందన్నారు. దసరా పండుగ సందర్భంగా ఇంటి యజమానులు ఇంటికి తాళాలు వేసి వెళ్లడాన్ని దొంగలు ఆసరాగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. పట్టణంలో నిత్యం దొంగతనాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు అందుతున్నాయి. దొంగలకు కళ్లెం వేయడానికి మఫ్టీ బృందాలు ఏర్పాటు చేశామని, దర్యాప్తు వేగవంతం చేశామని, త్వరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు. ఇక్కడ ఎస్ఐ లక్ష్మణరావు ఉన్నారు.

యునెస్కో వ్యవస్థాపక విద్యా సదస్సులో కొమిరె వాసి

ఓదెల, అక్టోబర్ 13: యునెస్కో వ్యవస్థాపక విద్యా సదస్సులో ఓదెల మండల కొమిరె గ్రామానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 10,11వ తేదీల్లో రెండు రోజుల పాటు విద్యా సదస్సులు జరిగాయి. యునెస్కో ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ఎడ్యుకేషన్ (వ్యవస్థాపక విద్య)లో సహకారాన్ని పెంపొందించడం ద్వారా యువత 21వ శతాబ్దపు సంక్లిష్ట సవాళ్లను అధిగమించి విజయవంతమైన భవిష్యత్తును పెంపొందించడం కోసం వ్యవస్థాపక విద్య ప్రాముఖ్యతను గురించి ఉజ్బెకిస్తాన్‌లోని తాష్కెంట్‌లోని అల్ఫ్రాగానన్ విశ్వ విద్యాలయంలో ఆసియా పసిఫిక్ సదస్సు జరిగింది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వ్యవస్థాపక విద్య కార్యక్రమాల గురించి, వాటి ఫలితాల గురించి తెలియజేసినట్లు పేర్కొన్నారు. అనంతరం యువత భవిష్యత్ కార్యాచరణ వ్యవస్థాపక విద్య అవశ్యకత,

వివిధ దేశాల ప్రతినిధులతో మల్లారెడ్డి

పాఠ్య ప్రణాళిక రూపకల్పన, నూతన విద్య బోధన విధానాలు మొదలైన అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో 40 దేశాల నుంచి 200మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొమిరె గ్రామానికి చెందిన డాక్టర్ మల్లారెడ్డి హాజరై ప్రసంగించారు. మల్లారెడ్డి ప్రస్తుతం హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

పండగ పూట విషాదం

- **వేర్వేరు కారణాలతో నలుగురు ఆత్మహత్య**

ఓదెల, అక్టోబర్ 13: భార్య కళ్లెదుటే భర్త రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన పొత్కపల్లిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జీలకుంటకు చెందిన రెడ్డి ఆదిత్య (32) మద్యానికి బానిసయ్యాడు. తరచూ భార్య కవితను వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం భార్యతో గొడవకు దిగి కొట్టాడు. దీంతో ఆమె పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సమాచారం అందించింది. పోలీసులు విచారించడానికి వస్తుండగా సాయంత్రం పొత్కపల్లి రైల్వే గేట్ సమీపంలో భార్య కళ్లెదుటే పరుగెత్తి వేగంగా వస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనతో షాక్‌కు గురైన భార్య సొమ్మసిల్లి పడిపోయింది. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు.

మద్యానికి బానిసై సెంట్రింగ్ కూలీ

పెద్దపల్లి టౌన్, అక్టోబర్13: పెద్దపల్లిలోని నల్ల పోచమ్మవాడకు చెందిన సెంట్రింగ్ కూలీ గరిగంటి సదయ్య(45) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ లక్ష్మణ్ రావు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. సదయ్య సెంట్రింగ్ కూలీగా పని చేస్తున్నాడు. నిత్యం మద్యం తాగివచ్చి భార్య స్వప్నతో గొడవపడేవాడు. దసరా పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు ఇంట్లో పనులోల నిమగ్నమై ఉండగా సదయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి కూతురు అఖిల(17), కుమారుడు రాజుకుమార్(12) ఉన్నారు.

బావిలో దూకి వృద్ధురాలు..

ధర్మారం,అక్టోబర్13: ఖిలావనపర్తికి చెందిన నక్క భీమమ్మ (80) బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ ఎస్ లక్ష్మణ్ తెలిపారు. భీమమ్మ రెండేళ్లుగా క్యాన్సర్ తో బాధపడుతున్నది. పలు దవాఖాన్లలో చికిత్స చేయించకున్నా వ్యాధి తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది శనివారం సాయంత్రం ఇంటికి సమీపాన ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఆదివారం మృత దేహాన్ని బావి నుంచి బయటకు తీయించిన పోలీసులు పంచనామా నిర్వహించారు. మృతురాలి కొడుకు కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కలత చెంది... లోకం వదిలి...

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 13: కలలతో కొత్త జీవితం ప్రారంభించిన ఆ జంట విధి పరీక్షలో ఓడిపోయారు. భర్త హత్యకు గురైన రెండు రోజులకు, భార్య ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది. వివరాలిలా ఉన్నాయి. గోదావరిఖని టూ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యైటింక్లయిన్ కాలనీ హనుమాన్‌నగర్‌కు చెందిన వినయ్‌కుమార్ మూడు రోజుల క్రితం హత్యకు గురైన సంఘటన విధితమే. వినయ్ భార్య అంజలి ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో తమ బంధువుల ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. గోదావరిఖనికి చెందిన అంజలికి గతంలోనే వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల అంజలి యైటింక్లయిన్ కాలనీకి చెందిన వినయ్‌కుమార్‌తో ప్రేమలో పడింది. కొద్ది రోజుల క్రితం భర్త, ఇద్దరు పిల్లలను కాదనుకొని వినయ్‌కుమార్ వెంట వచ్చింది. వినయ్‌కుమార్ తల్లిదండ్రులు వీరి వివాహానికి నిరాకరించడంతో గుడిలో పెళ్లి చేసుకున్నారు. తమ పరువు పోయిందని భావించి మొదటి భర్త కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం కాలనీకి వచ్చి వినయ్‌కుమార్‌ను దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటనతో ఒంటరిగా మిగిలిన అంజలిని టూ టౌన్ పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఆమె తల్లిదండ్రులు గుంటూరులో ఉన్న బంధువుల ఇంటికి అంజలిని పంపించారు. జీవితంపై విరక్తి చెందిన అంజలి బంధువులు ఇంట్లో లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని గోదావరిఖనికి తీసువస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు యువకుల మృతి

- **తండ్రి తిథి కోసం వస్తూ ఒకరు.. గుర్తు తెలియని వాహనం ఢీకొని మరొకరు..**

రవీందర్ రెడ్డి (ఫైల్)

ఓదెల, అక్టోబర్ 13 : తండ్రి తిథి కోసం వస్తూ రోడ్డు ప్రమా దంలో ఓ యువకుడు మృతిచెందాడు. ఆదివారం తెల్లవారు జామున జనగామ జిల్లాలో జరిగిన ఈ ఘటనతో మృతుడి స్వగ్రామమైన మడకలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు తెలిపిన కథనం మేరకు.. మడకకు చెందిన నోముల రవీం దర్ రెడ్డి (29) వ్యాపార రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. తండ్రి రాంచంద్రారెడ్డి తిథి ఉండగా, స్వగ్రామం మడకకు కారులో బయలుదేరాడు. జనగామ జిల్లా లింగాల గణపురం మండలం వడిచర్ల గ్రామ చిన్నమోరి వద్ద నిద్ర కారణంగా కారు అదపు తప్పి ప్రమాదానికి గురైంది. దీంతో రవీందర్‌రెడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు. రవీందర్‌రెడ్డి జమ్మికుంటలో చదువు తున్న సమయంలో తప్పిపోయి దాదాపు 12 ఏళ్లు తల్లిదండ్రులకు దూరమయ్యాడు. నాలుగేళ్ల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. తండ్రికి తిథి ఇవ్వడానికి వస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెంద డంతో మడక గ్రామంలో విషాదం నెలకొంది.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

రవీందర్ రెడ్డి (ఫైల్)

సుల్తానాబాద్‌రూరల్, అక్టోబర్13: భూపతిపూర్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచరామికి చెందిన సింగారపు రాజు(27) చనిపోయాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంచరామికి చెందిన సింగారపు రాజు (27) ఆదివారం రాత్రి ద్విచక్రవాహనంపై దుబ్బపల్లి వైపు నుంచి గర్రెపల్లి వైపు వెళ్తుండగా భూపతిపూర్ శివారులోని రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే చనిపో యాడు. స్థానికులు సమాచారం అందించగా బ్లూకోల్ట్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ దవఖానకు పోస్టుమార్టం కోసం తరలించారు. రాజుకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఎన్టీపీసీ ప్లాంటులో ప్రమాదం

జ్యోతినగర్, అక్టోబర్ 13: రామగుండం ఎన్టీపీసీ ప్లాంటులో శనివారం రాత్రి జరిగిన ప్రమాదంలో నర్రశాలపల్లికి చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు ఈదునూరి సదానందం తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదవశాత్తు టిప్పర్ వెళ్లడంతో కుడి చేయి నాలుగు వేళ్లను కోల్పోయాడు. ప్లాంటులోని స్టేజ్ -1 బంకర్‌లెవెల్‌లో రాత్రిషిఫ్ట్‌లో సదానందం బొగ్గు కన్వేయర్‌బెల్ట్ లైన్‌లో చూట్ జామ్ పనిచేస్తుండగా టిప్పర్ వెళ్లడంతో కుడి చేతి వేళ్లు నుజ్జునుజ్జయ్యాయి. యాజమాన్యం వెంటనే బాధితుడిని కరీంనగర్‌కు తరలించగా ఓ ప్రైవేట్ దవఖానలో చికిత్సపొందుతున్నాడు.

పనిభారంతోనే కార్మికుడికి తీవ్రగాయాలు

ఇద్దరు చేసే పనిని ఒకరితో చేయించడంతో కాంట్రాక్ట్ కార్మికుడు ఈదునూరి సదానందం గాయపడ్డాడని పీసీకేఎస్(ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధానకార్యదర్శి చిలుక శంకర్ ప్రకటనలో పేర్కొన్నారు. యాజమాన్యం ప్లాంటు లాభాలపై చూపుతున్న శ్రద్ధ కార్మికుల రక్షణపై చూపడం లేదని ఆరోపించారు.

ఇరువర్గాలపై కేసు

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 13: గోదావరిఖని స్టేడియంలో శనివారం జరిగిన రామ్‌లీలా వేడుకల్లో పరస్పరం దాడి చేసుకున్న ఇరువర్గాలపై కేసునమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. వన్‌టౌన్ పోలీసు కానిస్టేబుల్ మహేశ్ ఫిర్యాదు మేరకు ఇరువర్గాలపై కేసునమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN
NTK-325721

కావలెను

★ మ్యారేజ్ బ్యూరో నందు పని చేయుటకు అమ్మాయి కావాలి. చదువుతో నిమిత్తం లేకుండా మంచి వాక్చాతుర్యం గల నమ్మకంతో పర్మినెంట్‌గా పనిచేసే అమ్మాయి కావలెను. సంప్ర|| సెల్: 8341220970
NTK-335282

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

జూలపల్లి : గుమ్మడికాయ కొడుతున్న రఘువీర్ సింగ్

కోల్‌సిటీ : జయదుర్గాదేవి ఆలయంలో అమ్మవారి పల్లకిసేవలో మాజీ మంత్రి కొప్పుల దంపతులు

ఘనంగా దుర్గామాత నిమజ్జనం

మంథని, అక్టోబర్ 13: దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ముగిశాయి. శని, ఆదివారాల్లో అమ్మవారి విగ్రహాలను శోభాయాత్రగా నిమజ్జనానికి తరలించారు. మంథనిలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి, దుర్గామాతకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పూజలు చేశారు. ఎరుకులగూడెం, అంబేద్కర్‌నగర్, వాగుగడ్డ, పోచమ్మవాడ ఏరియాల్లోని దుర్గామాత మండపాలను మంత్రి దర్శించుకున్నారు. స్థానిక గాంధీచౌక్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని శనివారం రాత్రి నిమజ్జనం చేయగా, పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను ఆదివారం నిమజ్జనానికి తరలించారు.

ఖని జయదుర్గాదేవి ఆలయంలో మాజీ మంత్రి దంపతుల పూజలు

కోల్‌సిటీ, అక్టోబర్ 13: విజయదశమి పురస్కరించుకొని శనివారం గోదావరిఖని జవహర్‌నగర్‌లోని శ్రీ జయదుర్గాదేవి ఆలయంలో రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పల్లకీ సేవ అనంతరం శమీ పూజలు చేసి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లోని దుర్గామాత మండపాల్లో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు .అనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేక వాహనాల్లో ఊరేగింపుగా తీసుకవెళ్లి నిమజ్జనం చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అకాడ విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

పెద్దపల్లి కమాన్/పెద్దపల్లి రూరల్/ధర్మారం/జూలపల్లి/ ఓదెల/సుల్తానాబాద్ రూరల్/పాలకుర్తి/కమాన్‌పూర్/ముత్తారం, అక్టోబర్ 13 : నవరాత్రులు విశేష పూజలందుకున్న దుర్గామాతకు భక్తులు వీడ్కోలు పలికారు. పెద్దపల్లి, ధర్మారం మండలాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను శోభాయాత్రగా నిమజ్జనానికి తరలించారు. స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. జూలపల్లిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ గుమ్మడి కాయ కొట్టి అమ్మవారి శోభాయాత్ర ప్రారంభించారు.ఇక్కడ జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్ పాల్గొన్నారు. సుల్తానాబాద్ మండల గర్రెపల్లిలోని పలు దుర్గాదేవి మండపాలను బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గం నాయకురాలు దాసరి ఉష దర్శించుకున్నారు. మండపాల నిర్వాహకులు ఆమెను సన్మానించారు. కమాన్‌పూర్ జీపీ పరిధిలోని కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద, గుండారం రాజేంద్రనగర్ వద్ద రొంపికుంటలోని దుర్గామాత విగ్రహాలను గుండారం రిజర్వాయర్లో నిమజ్జనం చేశారు.

విద్యుత్ ఉద్యోగుల బదిలీలు

కమాన్‌పూర్, అక్టోబర్ 13: మండలంలో విద్యుత్ ఉద్యోగులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. కమాన్‌పూర్ ఏఈ రాజేంద్రకుమార్ పొత్కపల్లికి బదిలీ కాగా, జూలపల్లి మండలం నుంచి అశోక్ ఇక్కడకు బదిలీ అయ్యారు. సబ్ ఇంజనీర్ ఇరుగురాల రవివర్మ గోదావరిఖని సబ్ డివిజన్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో పెద్దపల్లి సర్కిల్ ఆఫీసు నుంచి శ్రవణ్‌కుమార్ ఇక్కడకు బదిలీ అయ్యారు. సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ గణపతి ధర్మారంకు బదిలీకాగా, ఆ స్థానంలో రాఘవపూర్ నుంచి అశోక్ ఇక్కడకు బదిలీ అయ్యారు. లైన్ ఇన్‌స్పెక్టర్ మతిన్ మేడిపల్లి ఎన్టీపీసీకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గోదావరిఖని ఈస్ట్ నుంచి సత్యనారాయణ ఇక్కడకు వచ్చారు. కమాన్‌పూర్ లైన్‌మెన్ కాసుల రవి ముత్తారం సబ్ స్టేషన్‌కు బదిలీ కాగా, ఆ స్థానంలో గోదావరిఖని ఈస్ట్ నుంచి ఓదెలు, జూలపల్లి లైన్‌మెన్ శివకుమార్ రామగిరి మండలం రత్నాపూర్‌కు, ఆయన స్థానంలో బంగారి నాగరాజు, కమాన్‌పూర్ సబ్‌స్టేషన్ నుంచి ఆపరేటర్ రాజేందర్ రామగిరి మండలం ముస్త్యాలకు , ఆ స్థానంలో గోదావరిఖని ఈస్ట్ నుంచి రఘుపతి రెడ్డి ఇక్కడకు బదిలీ అయ్యారు. లైన్‌మెన్ వెంకటస్వామి అంతర్గాంకు బదిలీ కాగా ఆయన స్థానంలో అల్లూరు నుంచి జంగెపల్లి శ్రీధర్ ఇక్కడకు బదిలీ అయ్యారు. అసిస్టెంట్ లైన్‌మెన్ షేక్ ఇమాయత్ ఎగ్లాస్‌పూర్‌కు బదిలీ కాగా, గజ్జలపల్లి స్థానంలో గోదావరిఖని ఈస్ట్ నుంచి మహంకాళి శ్రీనివాస్ అలాగే నూతనంగా పెంచికల్‌పేటకు వెంకటస్వామి పోస్టింగ్‌పై రావడం జరిగింది. ఉత్తర్వులు జిల్లా ఎన్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం ఉత్తర్వులు జారీ చేశారు.

టీడీపీ సీనియర్ నేత కొత్తరాజిరెడ్డి మృతి

కొత్తరాజిరెడ్డి(ఫైల్)

గోదావరిఖని, అక్టోబర్ 13: సీనియర్ టీడీపీ నాయకుడు ఎన్టీఆర్ అభిమాని కొత్తరాజిరెడ్డి(80) అనారోగ్యంతో ఆదివారం గోదావరిఖనిలో మృతిచెందాడు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేశాడు. ఎన్టీఆర్ వీరాభిమానిగా గుర్తింపు పొందిన కొత్త రాజిరెడ్డి మృతితో విషాద ఛాయలు అ